


# ఆరోగ్యజ్యోతి




సంపుటి-1, సంచిక-4, 18 ఆగస్టు 2026 ఎడిటర్ : కె నరేష్ కుమార్ పేజీలు-6 వెల రూ.5/- www.aarogyajyothi.com

# ప్రభుత్వ వైద్యానికి కొత్త వెలుగు..

## సనత్‌నగర్‌లో టిమ్స్ ప్రారంభం

- రూ. 1,126 కోట్లతో 1,082 పడకల అత్యాధునిక ఆసుపత్రి
- 37 వైద్య విభాగాలు.. అత్యాధునిక వైద్య పరికరాలతో విస్తృత సేవలు
- వైద్య సేవలతో పాటు వైద్య విద్య, పరిశోధనకు కేంద్రంగా టిమ్స్ అభివృద్ధి





## కల్తీ ఆహారం నకిలీ ఔషధాల కట్టడా

- ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ కంట్రోల్ విభాగాలను విలీనం చేస్తూ ఉత్తర్వులు
- కమిషనర్గా ఐపీఎస్ అధికారి అవినాష్ మహంతి నియామకం
- ఆగస్టు 15 నుంచి అమల్లోకి సరికొత్త వ్యవస్థ
- పర్యవేక్షణకు 6 కీలక విభాగాలు, పోలీస్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం



**తెలంగాణ బ్యూరో,(ఆరోగ్యజ్యోతి):** రాష్ట్రంలో ప్రజారోగ్య పరిరక్షణ, కల్తీ ఆహారం, నకిలీ ఔషధాల విక్రయాల కట్టడికితెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఫుడ్ సేఫ్టీ డిపార్ట్ మెంట్, డ్రగ్ కంట్రోల్ డిపార్ట్ మెంట్ లను ఒకే గొడుగు కిందికి తెస్తూ ఏకీకృత పాలనా యంత్రాంగం టీజీ సేఫ్ (తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్)ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్. చోంగ్తు ఉత్తర్వులు జారీ చేశారు. టీజీ సేఫ్ కమిషనర్ గా సీనియర్ ఐపీఎస్ అధికారి అవినాష్ మహంతిని నియమించారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో అమలవుతున్న మోడల్ను అధ్యయనం చేసిన ప్రభుత్వం, ఆహార-ఔషధ చట్టాల సమర్థవంతమైన అమలు కోసం ఈ నిర్ణయం తీసుకుంది. 1981 నుంచి స్వతంత్రంగా పనిచేస్తున్న డ్రగ్స్ కంట్రోల్ విభాగం, ఫుడ్ సేఫ్టీ కమిషనరేట్లు ఇకపై టీజీ సేఫ్ పరిధిలోకి వస్తాయి. ఈ ఉత్తర్వులు 2026 ఆగస్టు 15 నుంచి అధికారికంగా అమల్లోకి రానున్నాయి.




# ఫుడ్ లేబొరేటరీలో అదే

- పరికరాలు ఉన్నా పరీక్షలు అంతంతే
- నెలకు వందకు మించి నమూనాలు పంపని ఫుడ్ సేఫ్టీ అధికారులు
- ప్రైవేటు ల్యాబులకు వందలాది నమూనాలు..
- రూ. లక్షల్లో ఫీజుల చెల్లింపు
- సిబ్బంది కొరతే కారణమంటున్న అధికారులు



## జంక్‌ఫుడ్‌పై సుప్రీం హెచ్చరిక

హెచ్చరిక లేబుళ్లపై కేంద్రానికి రెండు వారాల గడువు
కార్పొరేట్ ప్రయోజనాల కంటే ప్రజారోగ్యమే ముఖ్యమని స్పష్టం



## దేశవ్యాప్తంగా 2,554 కొవిడ్ కేసులు



అమరావతి,(ఆరోగ్యజ్యోతి): ఈ ఏడాది జనవరి 1 నుంచి ఆగస్టు 15 వరకు దేశవ్యాప్తగా2,554 కొవిడ్ కేసులు నమోదు కాగా, ఏపీలో 74 కేసులు నమోదయ్యాయని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ కొవిడ్ వ్యాప్తి తక్కువ స్థాయిలోనే ఉందని, వైరస్ సమూహాలుగా వ్యాప్తి చెందుతున్న దాఖలాలు లేవని సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో వెలుగు చూసిన కేసుల్లో 56 మంది కోలుకుని డిశ్చార్జ్ అయ్యారని, ప్రస్తుతం కేసుల వ్యాప్తి పెరుగుతున్న సూచనలు లేవని తెలిపారు. దేశవ్యాప్తంగా నమోదైన కేసుల్లో కేరళ 780 కేసులతో మొదటి స్థానంలో ఉండగా, తమిళనాడు 372, పశ్చిమ బెంగాల్ 261, కర్ణాటక 247, ఢిల్లీ 227, మహారాష్ట్ర 169, మిజోరం 126 కేసులు ఉన్నట్లు వెల్లడించారు. 74 కేసులతో ఆంధ్రప్రదేశ్ 8వ స్థానంలో ఉందని తెలిపారు.

# ఫుడ్ లేబొరేటరీలో అదే తీరు.!

**విశాఖపట్నం,(ఆరోగ్యజ్యోతి)** స్టేట్ ఫుడ్ లేబొరేటరీ సేవలు వినియోగించుకోవడంపై అధికారుల్లో నిర్లక్ష్యం కనిపిస్తోంది. రాష్ట్ర విభజన తరువాత మంజూరైన ఈ ల్యాబ్‌ను సుమారు రూ.20 కోట్ల వ్యయంతో పెదవాల్తేరులోని ప్రాంతీయ ప్రజారోగ్య ప్రయోగశాల ప్రాంగణంలో ఏర్పాటుచేశారు. సుమారు ఐదేళ్లు నత్తనడకన సాగిన భవన నిర్మాణ పనులు ఎట్టకేలకు పూర్తై అందుబాటులోకి వచ్చినా, ల్యాబొరేటరీ ప్రారంభానికి నోచుకోలేదు. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా దీనిని ప్రారంభించారు. అయినప్పటికీ వినియోగంలోకి తేవడానికి అధికారులు మరో ఏడాదిన్నర గడిపేశారు. ల్యాబ్‌ను పట్టించుకోవడం లేదని మీడియాలో కథనాలు రావడం, స్థానిక బీజేపీ నాయకులు ఆందోళ నలు చేయడంతో ఎట్టకేలకు గత ఏడాది డిసెంబరులో ప్రారంభించారు. ఇప్పటికీ అరొకర పరీక్షలను నిర్వహిస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సేవలపై కొరవడిన ప్రచారం.....

స్టేట్ ఫుడ్ లేబొరేటరీ కావడంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్లు సేకరించిన నమూనాలను పరీక్షల నిమిత్తం ఇక్కడకు పంపించాలి. పోలీసులు, ప్రైవేటు వ్యక్తులు, ఎగుమతి, దిగుమతి చేసుకునే ఆహార ఉత్పత్తుల నమూనాలను ఇక్కడే పరీక్షలు చేయించుకోవచ్చు. కానీ ల్యాబ్ సేవలపై ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడంతో ఆశించిన స్థాయిలో నమూనాలు రావడం లేదు. ల్యాబ్ అందుబాటులోకి రావడానికి ముందు ప్రతినెలా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్లు సేకరించిన సుమారు 1,000 నుంచి 1,500 వరకు నమూనాలు హైదరాబా ద్‌లోని స్టేట్‌ఫుడ్ ల్యాబ్, ప్రైవేటు ల్యాబుల్లో పరీక్షలకు పంపించే వారు. ఇక్కడ సేవలు ప్రారంభమైన తరువాత నెలకు 100కు మించి నమూనాలు రావడం లేదని సమాచారం. దీనికి కారణం ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులకు ఆదేశాలు లేకపోవడమేనని చెబుతున్నారు. ఫుడ్‌సేఫ్టీ ఇన్‌స్పెక్టర్లు సేకరించే నమూనాలు స్టేట్‌ఫుడ్ లేబ్‌లో పరీక్షించేందుకు రూ.200 చెల్లించాలి. ప్రైవేటు ల్యాబ్‌లకు పంపితే రూ.5 వేల నుంచి రూ.10 వేలు చెల్లించాలి. దీంతో ఫుడ్ సేఫ్టీ విభాగానికి భారీ నష్టమని చెబుతున్నారు.

నిరుపయోగంగా పరికరాలు.....

ల్యాబ్ ప్రారంభం కావడానికి ముందే సుమారు రూ.15 కోట్ల విలువజేసే అత్యాధునిక పరికరాలు కొనుగోలు చేశారు. అత్యంత ఖరీదు చేసే కెమికల్స్ మంజూరు చేశారు. పరీక్షల నిర్వహణకు నమూనాలు రాకపోవడంతో ఇవన్నీ వృథాగా మారుతున్నాయని చెబుతున్నారు. ప్రస్తుతం ల్యాబ్‌లో ఇద్దరు సైంటిఫిక్ ఆఫీసర్లు, ముగ్గురు జూనియర్ అనలిస్టులు, ముగ్గురు ల్యాబ్ టెక్నీషియన్లు, సిబ్బందితో 16 మంది పని చేస్తున్నారు. మరో 12 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, ఎనిమిది మంది జూనియర్ అనలిస్టులు, నలుగురు సైంటిఫిక్ ఆఫీసర్లు, ఆరుగురు స్వీపర్లు, ఇద్దరు వాచ్‌మన్లు, సాంకేతిక సిబ్బంది కలిపి మొత్తం 40 పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. దీంతోపాటు అన్ని జిల్లాల నుంచి నమూనాలు వచ్చేలా చూస్తే ల్యాబ్‌ను పూర్తిస్థాయిలో**అందుబాటులోకి తీసుకువచ్చినట్టు.**

## మూలకు చేరిన వాహనం....

స్టేట్ ఫుడ్‌ల్యాబ్‌కు రూ.45 లక్షల విలువచేసే ఫుడ్‌సేఫ్టీ ఆన్‌వీల్స్ వాహనం కేటాయించారు. దీనిద్వారా ఆహార భద్రతకు సంబంధించి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. సుదూర ప్రాంతాలకు వెళ్లి నమూనాలు సేకరించేందుకు వినియోగించాలి. అయితే పది నెలలుగా ఈ వాహనం మూలన ఉంది. దీనికి రిజిస్ట్రేషన్ కూడా చేయించలేదు. వాహనం నడిపేందుకు డ్రైవర్ పోస్టు మంజూరు చేయలేదు. దీంతో వాహనాన్ని వినియోగించలేని పరిస్థితి.

# జంక్‌ఫుడ్‌పై సుప్రీం హెచ్చరిక



న్యూఢిల్లీ ,(ఆరోగ్యజ్యోతి): అధిక ఉప్పు, చక్కెర, కొవ్వు కలిగిన ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలపై హెచ్చరిక లేబుళ్ల అమలులో జరుగుతున్న జాప్యంపై సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రజారోగ్యానికి సంబంధించిన అంశంలో నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం సరికాదని స్పష్టం చేస్తూ.. కేంద్ర ప్రభుత్వం, భారత ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) రెండు వారాల్లోగా తమ తుది నిర్ణయాన్ని వెల్లడించాలని ఆదేశించింది. నిర్ణయం తీసుకోకపోతే తామే తగిన చర్యలు తీసుకుంటామని ధర్మాసనం హెచ్చరించింది. జస్టిస్ జె.బి. పార్దీవాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించింది. ఆహార ఉత్పత్తుల ప్యాకెట్ల ముందు భాగంలో వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా హెచ్చరిక లేబుళ్లు ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌పై విచారణ జరిగింది. ముఖ్యంగా చిన్నారులు, యువతపై జంక్‌ఫుడ్ ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఉందని కోర్టు పేర్కొంది. ప్రజారోగ్య పరిరక్షణలో ప్రభుత్వం మరింత చురుకుగా వ్యవహరించాలని సూచించింది. తయారీ సంస్థలు తమ వ్యాపార ప్రయోజనాల దృష్ట్యా హెచ్చరిక లేబుళ్లను వ్యతిరేకించే అవకాశం ఉన్నప్పటికీ, వినియోగదారులకు తాము కొనుగోలు చేసే ఆహారంలో ఎంతమేర ఉప్పు, చక్కెర, కొవ్వు ఉన్నాయో తెలుసుకునే హక్కు ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కంటే ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని తేల్చిచెప్పింది. కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ బ్రిజేందర్ చాహర్ వాదనలు వినిపిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలను పూర్తిగా అమలు చేస్తే నమ్‌కీన్ వంటి భారతీయ సంప్రదాయ ఆహార పదార్థాలపైనా హెచ్చరిక గుర్తులు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే ఈ వాదనను సుప్రీంకోర్టు అంగీకరించలేదు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, ఆరోగ్యపరమైన ప్రమాదాల విషయంలో రాజీ పడరాదని స్పష్టం చేసింది. ప్రపంచంలోని పలు దేశాలు ఇప్పటికే అధిక చక్కెర, ఉప్పు, కొవ్వు కలిగిన ఆహార ఉత్పత్తులను వినియోగదారులు సులభంగా గుర్తించేలా ప్యాకెట్ల ముందు భాగంలో హెచ్చరిక గుర్తులను తప్పనిసరి చేశాయి. భారత్‌లోనూ ఇలాంటి విధానాన్ని అమలు చేయాలన్న డిమాండ్ చాలాకాలంగా ఉంది. ప్రజారోగ్య సంస్థలు, వైద్య నిపుణులు కూడా ఈ విధానానికి మద్దతు తెలుపుతున్నారు. దేశంలో పెరుగుతున్న ఊబకాయం, మధుమేహం, గుండె సంబంధిత సమస్యల నేపథ్యంలో ఈ కేసు ప్రాధాన్యత సంతరించుకుంది. రెండు వారాల్లోగా కేంద్రం తుది నిర్ణయం వెల్లడించాల్సి ఉండటంతో తదుపరి విచారణపై ఆసక్తి నెలకొంది.

## కల్తీ ఆహారం నకిలీ ఔషధాల కట్టడానికి సేఫ్

**6 కీలక విభాగాలు ఏర్పాటు..**

**– టీజీ సేఫ్ కమిషనర్ నేతృత్వంలో సమగ్ర పర్యవేక్షణ కోసం ఆరు ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేశారు.**

**– డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ వింగ్: డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ 1940 నిబంధనల ప్రకారం లైసెన్సులు, తనిఖీలు, సాంప్లింగ్, టెస్టింగ్, విచారణల పర్యవేక్షణ.**

**– ఫుడ్ సేఫ్టీ వింగ్: ఆహార భద్రత ప్రమాణాల చట్టం 2006 ప్రకారం లైసెన్సులు రిజిస్ట్రేషన్లు, నమూనాల సేకరణ, ఎన్ఫోర్స్మెంట్ విధులు.**

**– ప్రజావాణికి అరకొర స్పందన.... అధికారుల సమయపాలనపై విమర్శలు!**

**– ఎన్ఫోర్స్మెంట్ వింగ్: పోలీస్ శాఖ నుంచి సిబ్బందిని డిప్యుటేషన్పై కేటాయించి నిఘా సమాచార సేకరణ (ఇంటెలిజెన్స్), ఆకస్మిక తనిఖీలు, ప్రాసిక్యూషన్ ప్రక్రియలను వేగవంతం**

ప్రయోగాత్మకంగా క్యూర్ రీజియన్లో ప్రారంభం..

హోటళ్లు, రెస్టారెంట్లు, ఫుడ్ వ్యాపారాలు, ఫార్మా కంపెనీలు అధికంగా ఉన్న కోర్ అర్బన్ రీజియన్ లో తొలుత టీజీ సేఫ్ పైలట్ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. ఇక్కడ పటిష్ఠ తనిఖీల కోసం తగినంత మంది పోలీస్ బలగాలను డీజీపీ కేటాయించనున్నారు. ఈ అథారిటీ కోసం అవసరమైన బడ్జెట్ను సమకూర్చడంతో పాటు, ఖాళీగా ఉన్న పోస్టులను డిప్యుటేషన్, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో భర్తీ చేసుకునేందుకు అనుమతి ఇచ్చారు. స్టేట్ లెవల్ ఏర్పాటు ఆధునిక సాంకేతికతతో కూడిన పర్యవేక్షణ వ్యవస్థను రూపొందించేందుకు, సర్వీస్ నిబంధనలు, ఇబ్బంది కేటాయింపు ల్యాబ్ల ఆధునీకరణ పై సమగ్ర నివేదిక అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక స్టేట్ లెవెల్ కమిటీని ఏర్పాటు చేయనుంది యువర్ రీజినల్ లో వచ్చే ఫలితాలు ఆధారంగా రాస్తే వ్యాప్తంగా పూర్తిస్థాయి వ్యవస్థను విస్తరించనున్నారు.

# టీజీ సేఫ్ కమిషనర్‌గా అవినాశ్ మహంతి

**నాణ్యత ప్రమాణాల మెరుగుదలకు చర్యలు - కొత్త వ్యవస్థతో పర్యవేక్షణ బలోపేతం**

**పదవీ బాధ్యతలు స్వీకరించిన అధికారి - ఆహార, ఔషధ నియంత్రణ విభాగాల విలీనం**



**హైదరాబాద్,(ఆరోగ్యజ్యోతి):** తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ (టీజీ సేఫ్) కమిషనర్‌గా అవినాశ్ మహంతి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని డ్రగ్ కంట్రోల్ పరిపాలనా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలో ఆహార పదార్థాలు, ఔషధాల నాణ్యత ప్రమాణాలను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ప్రభుత్వం ఆహార భద్రత, ఔషధ నియంత్రణ విభాగాలను విలీనం చేసి టీజీ సేఫ్‌ను ఏర్పాటు చేసింది. ఈ కొత్త వ్యవస్థ ద్వారా నియంత్రణ, పర్యవేక్షణ ప్రక్రియలను మరింత బలోపేతం చేయనుంది. టీజీ సేఫ్ ఏర్పాటుతో ఆహార పదార్థాల నాణ్యత, ఔషధాల ప్రమాణాలపై సమగ్ర పర్యవేక్షణ సాధ్యమవుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు సంబంధించిన చర్యలను ఒకే వేదిక ద్వారా సమన్వయం చేయడం లక్ష్యంగా ఈ సంస్థను రూపొందించారు. అవినాశ్ మహంతి ఈ శాఖకు డైరెక్టర్‌గా కూడా కొనసాగనున్నారు. ఆహార భద్రత, ఔషధాల నియంత్రణ, నాణ్యత తనిఖీలు, చట్ట అమలు వంటి అంశాల్లో సంస్థ కీలక పాత్ర పోషించనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఆహార ఉత్పత్తులు, ఔషధాల తయారీ, పంపిణీ వ్యవస్థలపై పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయడంతో పాటు వినియోగదారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. టీజీ సేఫ్ ద్వారా ఆహార, ఔషధ రంగాల్లో నాణ్యత ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు ప్రజలకు సురక్షితమైన ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# బరువు తగ్గించే మందులపై తెలంగాణలో డ్రగ్స్ కంట్రోల్ దాడులు

**మౌంజారో, ఓజెంపిక్, వెగోవీ, రైబెల్సస్‌పై ప్రత్యేక నిఘా - 43 మెడికల్ షాపుల్లో నిబంధనల ఉల్లంఘనలు**



హైదరాబాద్,(ఆరోగ్యజ్యోతి): బరువు తగ్గేందుకు వినియోగించే మందులకు ప్రజల్లో పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. టిర్జెపటైడ్‌తో కూడిన మౌంజారో, సేమగ్లుటైడ్‌తో కూడిన ఓజెంపిక్, వెగోవీ, రైబెల్సస్ తదితర మందుల విక్రయాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. తనిఖీల సందర్భంగా మందుల అసలుదనం, విక్రయ విధానం, వైద్యుల చీటీ, కొనుగోలు--విక్రయ బిల్లులు, సంబంధిత రిజిస్టర్ల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా తనిఖీ చేసిన మెడికల్ షాపుల్లో 43 చోట్ల వివిధ నిబంధనల ఉల్లంఘనలు గుర్తించినట్లు డ్రగ్స్ కంట్రోల్ అధికారులు తెలిపారు. వైద్యుల చీటీ లేకుండా మందులు విక్రయించడం, వినియోగదారులకు బిల్లులు జారీ చేయకపోవడం, విక్రయ బిల్లులను సక్రమంగా నిర్వహించకపోవడం, అధికారులు కోరినప్పుడు బిల్లులు చూపించలేకపోవడం, చీటీ మందులకు సంబంధించిన రిజిస్టర్లు నిర్వహించకపోవడం వంటి లోపాలు గుర్తించారు. అలాగే నమోదైన ఔషధ విక్రేత అందుబాటులో లేకుండానే మందుల విక్రయాలు జరపడం, కొనుగోలు బిల్లులను చూపించకపోవడం వంటి ఉల్లంఘనలను కూడా గుర్తించారు. ఈ నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి 43 మెడికల్ షాపులకు వివరణ కోరుతూ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఆయా షాపుల నుంచి వచ్చే వివరణలను పరిశీలించిన అనంతరం ఔషధాలు మరియు సౌందర్య సాధనాల చట్టం, 1940, సంబంధిత నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. బరువు తగ్గేందుకు ఉపయోగించే సేమగ్లుటైడ్, టిర్జెపటైడ్ వంటి మందులను వైద్యుల సలహా లేకుండా సొంతంగా వినియోగించవద్దని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ప్రజలను హెచ్చరించింది. సంబంధిత వైద్య నిపుణుల పరీక్షలు, రోగి ఆరోగ్య చరిత్ర, ఇతర అనారోగ్య పరిస్థితులు, ప్రమాద కారకాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే మందు అవసరమా, ఎంత మోతాదులో తీసుకోవాలి, ఎంతకాలం ఉపయోగించాలనే విషయాలను వైద్యులు నిర్ణయించాలని సూచించింది. లైసెన్సు పొందిన మెడికల్ షాపుల నుంచే ఇటువంటి మందులను కొనుగోలు చేయాలని, చెల్లుబాటు అయ్యే వైద్యుల చీటీ ఆధారంగానే మందులు తీసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. అనధికారిక ఆన్‌లైన్ వేదికలు, గుర్తుతెలియని విక్రేతలు, సోషల్ మీడియా ప్రకటనల ఆధారంగా బరువు తగ్గించే మందులను కొనుగోలు చేయవద్దని సూచించారు. నకిలీ మందులు, అక్రమ విక్రయాలు, అక్రమ ప్రచారం లేదా ఇటువంటి మందుల దుర్వినియోగానికి సంబంధించిన సమాచారం ఉంటే తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌కు తెలియజేయవచ్చని అధికారులు తెలిపారు. ఫిర్యాదుల కోసం 1800-599-6969 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చని, ఈ సేవ పని దినాల్లో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని



# పీజీ దంత వైద్య ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం,(ఆరోగ్యజ్యోతి):ప్రస్తుత (2026-27) విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు దంత వైద్య కళాశాలల్లోని పీజీ దంత వైద్య (ఎండీఎస్) సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నెల 18 నుంచి 22న రాత్రి 9 గంటల వరకు సాధారణ రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. అపరాధ రుసుం రూ.20 వేలతో ఈ నెల 23 నుంచి 24న రాత్రి 9 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. బీడీఎస్ కోర్సుకు సంబంధించి ఈ ఏడాది మే 31లోగా ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలి. జనరల్ కేటగిరీ 50 పర్సంటైల్ (308 మార్కులు), జనరల్ పర్సన్స్ విత్ బెంచ్‌మార్క్ డిజెబిలిటీ 45 పర్సంటైల్ (289 మార్కులు), ఎస్సీ/ఎస్టీ/బీసీ/ఓబీసీ కేటగిరీ 40 పర్సంటైల్ (271 మార్కులు) కలిగి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని వర్సిటీ పేర్కొంది.

**నేటి నుంచి ఎంబీబీఎస్ ప్రత్యేక కేటగిరీ సర్టిఫికెట్ల పరిశీలన..**

ప్రస్తుత విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య, దంత వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్/బీడీఎస్. కన్వీనర్ కోటా ప్రత్యేక కేటగిరీ సర్టిఫికెట్ల పరిశీలన మంగళవారం నుంచి విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ సాయిసుధీర్ తెలిపారు. ఎన్సీసీకి సంబంధించి 18న నీట్ 1-1,40,000 , 195 1,40.001-2,70.000 205, 205 2,70.001-4,50,000 వరకు, 21న 4,50,001 నుంచి ఆఖరి ర్యాంకు వరకు అభ్యర్థులు తమ ధ్రువపత్రాలతో యూనివర్సిటీకి రావాలని సూచించారు. 18, 19 తేదీల్లో పర్సన్స్ విత్ బెంచ్మార్క్ డిజెబిలిటీ విద్యార్థులు రావాలని, ఇప్పటికే ఈ కేటగిరీ ప్రాధాన్య క్రమాన్ని వర్సిటీ వెబ్సైట్లో ఉంచినట్లు వెల్లడించారు.

# స్కానింగ్ కోసం వచ్చిన ప్రతి గర్భిణీ స్త్రీల పూర్తి వివరాలను రికార్డులలో నమోదు చేయాలి

## - డాక్టర్ రజిత ,ప్రోగ్రాం అధికారి మాతా శిశు సంక్షేమం





**హనుమకొండ,(ఆరోగ్యజ్యోతి):** లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం ప్రకారం స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు అన్ని రికార్డులను తప్పనిసరిగా నిర్వహించాలని, స్కానింగ్ కోసం వచ్చిన ప్రతి గర్భిణీ స్త్రీ యొక్క పూర్తి వివరాలను ఫామ్ ఎఫ్ రిపోర్టులో నమోదు చేయాలని అనుమకొండ మాతా శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రజిత పేర్కొన్నారు. ఈరోజు ఆమె హనుమకొండ మరియు పరకాల లోని స్కానింగ్ సెంటరల లో తనిఖీ నిర్వహించి రిజిస్ట్రేషన్, ఫీజు చెల్లింపులు, స్కానింగ్ రిపోర్టులు మరియు రెఫర్ చేసినడాక్టర్ ల వివరాలకు సంబంధించిన పలు రిజిస్టర్లు మరియు రికార్డులను ఆమె పరిశీలించారు. ఏరోజుకారోజు ఆన్లైన్ పోర్టల్ లో వివరాలను నమోదు చేయాలన్నారు. పిండం యొక్క ఆరోగ్య స్థితిని తెలుసుకోవడానికి లోపాలను గుర్తించడానికి మాత్రమే స్కానింగ్ ఉపయోగించాలని, అంతే తప్ప స్కానింగ్ పరీక్షలను దుర్వినియోగం చేసి పుట్టబోయే బిడ్డ ,ఆడ మగ తెలుపకూడదని అలాంటి వారికి మూడు సంవత్సరాల జైలు శిక్షతోపాటు జరిమానా విధించబడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరయనా లింగ నిర్ధారణకు సంబంధించిన ఖచ్చితమైన సమాచారం అందిస్తే ,జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వారికి 50 వేల రూపాయల పారితోషికం ఇవ్వడం జరుగుతుందన్నారు .ఇందుకోసం ప్రత్యేకంగా ఫిర్యాదు చేయడానికి 6300030940 మొబైల్ నెంబర్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

అనంతరం శాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మాతా శిశు సంక్షేమానికి సంబంధించినటువంటి రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది. వీరితో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సాయి కృష్ణహెల్త్ సూపర్వైజర్ పద్మజ మరియు సందీప్ లు పాల్గొన్నారు

# చిరంజీవి అభిమానుల రక్తదానం

రాజోలి ,(ఆరోగ్యజ్యోతి): ప్రముఖ సినీనటుడు చిరంజీవి పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయనఅభిమానులు సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. రాజోలిలోని పునరావాస ప్రాంతంలో ప్రధాన రహదారి వద్ద అభిమానుల సంఘం మండలాధ్యక్షుడు పూల ఉశేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ రామ్మోహన్ ప్రారంభించారు. 46 మందికి పైగా అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ప్రాణం నిలబెట్టే రక్తదానం చేసేందుకు అభిమానంతో ముందుకు రావడం హర్షణీయమని తహసీల్దార్ అన్నారు. ఈ నెల 22న వరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లుగా అభిమానులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాషా, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కొత్త రాజోలి అఖిలపక్ష కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ అవగాహన ప్రచారంలో.. సామాజిక మాధ్యమ ప్రభావశీలురు

అమరావతి,(ఆరోగ్యజ్యోతి): సామాజిక మాధ్యమ ప్రభావశీలుర (సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు) భాగస్వామ్యంతో రాష్ట్రంలో హెచ్ఐవీ/ఎయిడ్స్ అవగాహన ప్రచారం నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (ఏపీ శాక్స్) నిర్ణయించింది. యువతలో అవగాహన కల్పించేందుకు హెచ్ఐవీ నివారణ, పరీక్షలు, చికిత్స సదుపాయాలపై శాస్త్రీయమైన, కచ్చితమైన సమాచారాన్ని ప్రజల్లో తీసుకెళ్లనుంది. సమాజంలో ఉన్న అపోహలు తొలగించి.. యువత స్వచ్ఛందంగా పరీక్షలు చేయించుకుని హెచ్ఐవీ స్థితి తెలుసుకునేలా, బాధ్యతాయుతంగా జీవించేలా ప్రోత్సహించడమే ఈ ప్రచార కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఏపీ శాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్ స్మరణారాజ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఎక్కువ మందికి చేరువయ్యేలా సామాజిక మాధ్యమ ప్రభావశీరుల సహకారం తీసుకుంటామని వెల్లడించారు. ఆసక్తిగల వారు తమ వివరాలతో గుంటూరు జిల్లా తాడేపల్లిలోని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ కార్యాలయంలో ఈ నెల 20న ఉదయం 10 గంటలకు సంప్రదించాలని కోరారు.

# జనన మరణాల చట్టంపై అవగాహన కల్పించాలి

జనన మరణాల నమోదు సవరణ బిల్లు--2026ను పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదించడంతో ఇక చట్టంగా మారినట్టే. ఇకపై జననం కానీ మరణం కానీ రెండు సంవత్సరాల లోపు నమోదు కావాలి. ఆ సమయం దాటితే



నమోదు కోసం జ్యుడిషియల్ కోర్టులకు వెళ్ళాలి, ఇదీ సవరణ చట్టంలో పెట్టిన నిబంధన. ఇప్పటివరకు నమోదు అధికారం తహసీల్దార్/ఆర్డీఓలకు ఉండేది. ఇప్పుడు రెండు సంవత్సరాల లోపు వరకే వారు ఉత్తర్వులు ఇవ్వగలుగుతారు. రెండు సంవత్సరాలు దాటితే కోర్టు తలుపు తట్టాల్సిందే. ప్రజలకు తెలిసేలా ఈ విషయంలో విస్తృత ప్రచారం జరగాలి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలి. నర్సింగ్ కాలేజీలో విద్యార్థులకు ఈ చట్టం గురించి చెప్పాలి. అలాగే గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రచారం చేయాలి. గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికీ జననాలు నమోదు జరగక గిరిజన విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేసే పరిస్థితి ఉంది. ముఖ్యంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఈ విషయంలో ముఖ్య భూమిక నిర్వహించాలి. కోవిడ్ సమయంలో డాక్టర్లు వారి ఆసుపత్రిలో మరణించిన వివరాలు వెల్లడించకపోవడంతో మృతుల బంధువులు చాలా ఇబ్బందులు పడ్డారు. 8వ తరగతి నుంచి అన్ని స్కూళ్లలో, కాలేజీల్లో దీనిపై ఒక పాఠం పెట్టాలి. అంత విస్తృత ప్రచారం చేస్తేనే ప్రజలకు అవగాహన ఏర్పడుతుంది. చట్టం చేసి చేతులు దులుపుకోకుండా ప్రజాప్రతినిధులు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆలోచించాలి.

# పాఠశాల ఆరోగ్యం బలోపేతం చేద్దాం

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ

నిజామాబాద్,(ఆరోగ్యజ్యోతి): జిల్లాలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజశ్రీ ఆదేశించారు. మంగళవారం వైద్యాధికారి కార్యాలయ సమావేశ మందిరంలో కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ.. ఆరోగ్య బృందాలు జిల్లాలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను ప్రతి ఆరు నెలలకు ఒకసారి సందర్శించి విద్యార్థులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అనారోగ్య సమస్యలు ఉన్న పిల్లలకు అవసరమైన చికిత్స అందించడంతో పాటు, ప్రత్యేక వైద్య సేవలు అవసరమైన వారిని నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని జిల్లా బాలల ముందస్తు చికిత్స కేంద్రానికి క్రమం తప్పకుండా పంపించాలన్నారు. పంపించిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆరోగ్య బృందంలోని వైద్యాధికారి బృంద నాయకుడిగా వ్యవహరిస్తూ ముందస్తు ప్రణాళిక ప్రకారం ప్రతిరోజూ నిర్ణీత సమయానికి పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మాత్రమే వెళ్లాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న పాఠశాలల్లో అవసరమైతే రెండు రోజుల పాటు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.

పాఠశాల లేదా అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించే ముందు రోజు సంబంధిత నిర్వాహకులకు సమాచారం అందించాలని, పరీక్షల అనంతరం గుర్తించిన వ్యాధులు, బాధిత విద్యార్థుల సంఖ్యను సందర్శన రిజిస్టర్‌తో పాటు సంబంధిత రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. కేవలం ఎత్తు, బరువు మాత్రమే నమోదు చేయకుండా శరీర ద్రవ్యరాశి సూచికను కూడా లెక్కించాలని తెలిపారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న తీవ్ర, మధ్యస్థ పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని పోషకాహార కేంద్రానికి పంపించాలని డీఎంహెచ్ఓ సూచించారు. అవసరమైన పిల్లలు అక్కడ 15 రోజుల పాటు ఉండి చికిత్స, పోషకాహార సేవలు పొందేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని అన్నారు. పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు ఇది ఎంతో కీలకమని తెలిపారు.

క్యాన్సర్‌కు చికిత్స పొందుతున్న విద్యార్థులను గుర్తించి జిల్లా క్యాన్సర్ సంరక్షణ కేంద్రానికి పంపించాలని ఆదేశించారు. అనుమానిత క్యాన్సర్ కేసులను కూడా ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, ఆరోగ్య బృందాల సిబ్బంది సమన్వయంతో వెంటనే గుర్తించి తదుపరి వైద్య పరీక్షలు, చికిత్స కోసం సంబంధిత కేంద్రానికి పంపించాలని సూచించారు. క్యాన్సర్‌ను తప్పనిసరిగా నమోదు చేయాల్సిన వ్యాధిగా పరిగణిస్తూ ఆశా, ఏఎన్ఎం స్థాయిలో, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో కేసుల జాబితాను నిర్వహించాలని తెలిపారు.

విద్యార్థుల్లో అసాధారణ ప్రవర్తన, ఒంటరితనం, వ్యసనాలకు బానిస కావడం వంటి లక్షణాలను గుర్తించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఎంహెచ్ఓ సూచించారు. పొగాకు, గంజాయి, మాదకద్రవ్యాలకు అలవాటు పడినట్లు అనుమానం ఉన్న విద్యార్థులను గుర్తించి జిల్లా మానసిక ఆరోగ్య విభాగం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. అవసరమైన మానసిక ఆరోగ్య సలహాలు, వైద్య సేవలను నిపుణుల ద్వారా అందించాలని సూచించారు. ఇందుకోసం 14416 ఉచిత సేవను వినియోగించుకోవచ్చని తెలిపారు.

విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడితేనే వారి విద్యా సామర్థ్యాలు కూడా మరింత అభివృద్ధి చెందుతాయని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ఆరోగ్య బృందాల ద్వారా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలను నిరంతరం నిర్వహించి, గుర్తించిన ఆరోగ్య సమస్యలకు సకాలంలో చికిత్స, తదుపరి పర్యవేక్షణ అందించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షలో కార్యక్రమ అధికారి డాక్టర్ అశోక్, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారులు డాక్టర్ సికందర్ నాయక్, డాక్టర్ విద్య, డాక్టర్ రవీందర్, తల్లి శిశు ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ నవ్య, జిల్లా మానసిక ఆరోగ్య అధికారి డాక్టర్ రవితేజ, జిల్లా క్యాన్సర్ సంరక్షణ, ఉపశమన సంరక్షణ కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చైతన్య, బాలల ముందస్తు చికిత్స కేంద్రం నిర్వాహకుడు సచిన్, డిప్యూటీ డెమో దుర్గారావు, జిల్లా ఆరోగ్య విద్యాధికారి ఘన్‌పూర్ వెంకటేశ్వర్లు, వివిధ ఆరోగ్య బృందాల వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# చిన్నారి ప్రాణం నిలిపిన మానవత్వం.....

## ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా కమిషనర్.. - గుండె శస్త్రచికిత్సకు రూ.14 లక్షల సాయం అందేలా కృషి..- 'జస్విక శ్రీ'గా నామకరణం చేసిన అభిషేక్ అగస్త్య

**ఖమ్మం, ,(ఆరోగ్యజ్యోతి):**అధికారులంటే కేవలం పాలనకే పరిమితం కాకుండా.. ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలిస్తే వారి సేవలకు మరింత గుర్తింపు లభిస్తుంది. ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య తన పని తీరుతో ఇటు ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపుతూ, అటు సిబ్బందికి సైతం భరోసా కల్పిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. స్వచ్ఛ ఖమ్మం, క్లీన్ ఖమ్మం లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆయన.. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. తాజాగా ఓ చిన్నారి గుండె శస్త్రచికిత్సకు అవసరమైన సాయం అందేలా చొరవ తీసుకుని మానవత్వాన్ని చాటుకున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన కాంపాటి రాకేష్, మాధవి దంపతులకు 2026 మే 9న ఆడబిడ్డ జన్మించింది. పుట్టిన 12 రోజులకే చిన్నారి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. వైద్య చికిత్సకు భారీగా ఖర్చు అవుతుందని తెలియడంతో



కుటుంబం ఆందోళనకు గురైంది. ఈ విషయాన్ని ఖమ్మం నగరపాలక సంస్థలో శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న చిన్నారి నానమ్మ నరసమ్మ కమిషనర్ అభిషేక్ అగస్త్య దృష్టికి తీసుకెళ్లారు.చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న కమిషనర్ వెంటనే స్పందించారు. హృదయ స్వచ్ఛంద సంస్థతో పాటు ప్రభుత్వ సహకారం అందేలా చర్యలు తీసుకుని, చిన్నారి గుండె శస్త్రచికిత్సకు అవసరమైన రూ.14 లక్షల ఆర్థిక సహాయం మంజూరయ్యేలా కృషి చేశారు. ఈ సహాయంతో జూలై 28న చిన్నారికి విజయవంతంగా గుండె శస్త్రచికిత్స నిర్వహించారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యంగా కోలుకుంటోంది. తమ కుమార్తెకు ప్రాణదానం చేసిన కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపేందుకు చిన్నారి తల్లిదండ్రులు సోమవారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి వచ్చారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో అభిషేక్ అగస్త్యను కలిసి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారికి పేరు పెట్టాలని కుటుంబ సభ్యులు కోరగా.. కమిషనర్ సంతోషంగా అంగీకరించి 'జస్విక శ్రీ' అని నామకరణం చేశారు. చిన్నారి సంపూర్ణ ఆరోగ్యంతో సంతోషంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుగ్గా వ్యవహరిస్తున్న కమిషనర్.. సిబ్బంది సమస్యలపైనా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని నగరపాలక సంస్థ ఉద్యోగులు చెబుతున్నారు. ఆపదలో ఉన్న చిన్నారి కుటుంబానికి సకాలంలో స్పందించి వైద్య సహాయం అందేలా కృషి చేసిన అభిషేక్ అగస్త్యకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రభుత్వ వైద్యానికి కొత్త వెలుగు......

# సనత్‌నగర్‌లో టిమ్స్ ప్రారంభం ......

**తెలంగాణ బ్యూరో, (ఆరోగ్యజ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా తీర్చిదిద్ది ప్రజలకు నాణ్యమైన, అత్యాధునిక వైద్య సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. సనత్‌నగర్‌లో నిర్మించిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ వైద్య విజ్ఞాన సంస్థను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం మంత్రి దామోదర్ రాజనర్సింహతో కలిసి ప్రారంభించారు.డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ వైద్య విజ్ఞాన సంస్థ కేవలం ఒక ఆసుపత్రి మాత్రమే కాదని, తెలంగాణలో ప్రభుత్వ వైద్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలక సంస్థగా దీనిని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అధిక ఖర్చు లేకుండా అత్యున్నత వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.

### రూ.1,126 కోట్లతో భారీ నిర్మాణం..

రూ.1,126 కోట్ల వ్యయంతో 53.30 ఎకరాల విస్తీర్ణంలో 11.68 లక్షల చదరపు అడుగుల నిర్మిత ప్రాంతంతో ఈ ఆసుపత్రిని నిర్మించినట్లు మంత్రి వివరించారు. మొత్తం 1,082 పడకల సామర్థ్యంతో 37 వైద్య విభాగాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇందులో 300 అత్యవసర చికిత్స పడకలు, 88 అత్యవసర విభాగపు పడకలు, 30 రక్త శుద్ధి పడకలు, 400 సాధారణ పడకలు, 100 వైద్య పర్యాటక సేవల పడకలు ఉన్నాయని చెప్పారు.

### అత్యాధునిక వైద్య సదుపాయాలు....

ఆసుపత్రిలో 16 ప్రధాన శస్త్రచికిత్స గదులు, ఐదు చిన్న శస్త్రచికిత్స గదులు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. మూడు టెస్లా అయస్కాంత ప్రతిధ్వని చిత్రీకరణ యంత్రం, 128 ముక్కల కంప్యూటర్ చిత్రీకరణ యంత్రం, కణితుల చికిత్సకు ప్రత్యేక సదుపాయాలు, చికిత్సా ప్రణాళికకు కంప్యూటర్ ఆధారిత వ్యవస్థ, జీర్ణకోశ పరీక్షలు, శ్వాసనాళ పరీక్షలు, ఆధునిక వైద్య ప్రయోగశాలలు, రక్తనిధి వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు.

గుండె, మూత్రపిండాలు, అవయవ మార్పిడి, ప్రమాద గాయాల చికిత్స రంగాల్లో అత్యుత్తమ వైద్య కేంద్రంగా టిమ్స్‌ను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ రంగంలో ఇప్పటికే ఉన్న నిపుణులైన వైద్యులు, శస్త్రచికిత్స నిపుణుల నైపుణ్యానికి అత్యాధునిక మౌలిక వసతులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి మరింత విస్తృత స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు టిమ్స్ వేదికగా నిలుస్తుందని చెప్పారు.

### ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచడమే లక్ష్యం...

ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో అధిక వైద్య ఖర్చులు చేయాల్సిన పరిస్థితిని పేద, మధ్యతరగతి కుటుంబాలకు తగ్గించేందుకు ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.కొత్త అత్యున్నత వైద్య ఆసుపత్రుల ఏర్పాటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సేవల విస్తరణతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, రుణ సహాయ పత్రాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.

### వైద్య విద్య, పరిశోధనకు ప్రధాన కేంద్రం...

వైద్య సేవలకే పరిమితం కాకుండా వైద్య విద్య, శిక్షణ, పరిశోధన రంగాల్లోనూ సనత్‌నగర్ టిమ్స్‌ను కీలక సంస్థగా తీర్చిదిద్దుతామని మంత్రి వెల్లడించారు. నిమ్స్ తరహాలో టిమ్స్ సనత్‌నగర్‌లో వైద్య విద్యలో పీజీ కళాశాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అత్యాధునిక వైద్య సేవలతో పాటు వైద్య విద్య, పరిశోధన ఒకే వేదికపై కొనసాగించేలా సంస్థను అభివృద్ధి చేస్తామని చెప్పారు. భవిష్యత్ వైద్య నిపుణులను తీర్చిదిద్దడంతో పాటు కొత్త వైద్య పరిశోధనలకు టిమ్స్ కేంద్రంగా నిలవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

### వైద్య పర్యాటకానికి 100 పడకలు...

వైద్య పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు టిమ్స్ సనత్‌నగర్‌లో 100 పడకలను ప్రత్యేకంగా కేటాయించినట్లు మంత్రి తెలిపారు. దేశ, విదేశాల నుంచి వచ్చే రోగులకు ప్రభుత్వ రంగంలోని నిపుణులైన వైద్యులు, అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో టిమ్స్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.ప్రతి సంవత్సరం టిమ్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వైద్య పర్యాటక సదస్సును నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రపంచస్థాయి వైద్య నిపుణులు, సంస్థలు, ప్రతినిధులను తెలంగాణకు ఆకర్షిస్తూ రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సేవలకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.వైద్య పర్యాటకం ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి వినియోగిస్తామని మంత్రి వెల్లడించారు.

### త్వరలో మరో మూడు అత్యున్నత ఆసుపత్రులు...

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. త్వరలో అల్వాల్, ఎల్‌బీనగర్‌లోని టిమ్స్ ఆసుపత్రులతో పాటు వరంగల్ అత్యున్నత వైద్య ఆసుపత్రిని కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధికి రూ.21,864 కోట్ల పెట్టుబడులు పెడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పడకల సామర్థ్యాన్ని ఇప్పటికే 30,377 నుంచి 36,295కు పెంచామని, మరో 7,038 అత్యున్నత వైద్య సేవల పడకలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని వివరించారు.

### ప్రతి రోగిని గౌరవంగా చూడాలి...

టిమ్స్‌లో పనిచేసే ప్రతి ఒక్కరూ సంస్థకు మంచి పేరు తీసుకురావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగిని గౌరవంగా చూడాలని, ప్రతి అత్యవసర పరిస్థితికి వెంటనే స్పందించాలని, ప్రతి కుటుంబం పట్ల మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చామని నాణ్యమైన వైద్యం అందదనే భావన ఏ ఒక్క రోగిలోనూ కలగకూడదని స్పష్టం చేశారు. వైద్య సేవల నాణ్యతతో పాటు రోగుల పట్ల చూపించే మానవత్వం కూడా ప్రభుత్వ వైద్య వ్యవస్థకు గుర్తింపుగా నిలవాలని అన్నారు.టిమ్స్‌ను ఈ స్థాయికి తీసుకురావడంలో కృషి చేసిన అధికారులు, వైద్యులు, ఇంజినీర్లు, వైద్య సేవల నిపుణులు, సిబ్బంది ప్రతి ఒక్కరినీ మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, టిమ్స్ సంచాలకుడు డాక్టర్ నరేంద్రకుమార్, అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.















# కాంటాక్ట్ లెన్స్ వాడేవారు జాగ్రత్త..

## - కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం
## - లెన్స్ పరిశుభ్రతే కళ్లకు రక్షణ..
## - నిర్లక్ష్యం చేస్తే ఇన్ఫెక్షన్ల ముప్పు



తెలంగాణ బ్యూరో, (ఆరోగ్యజ్యోతి): కళ్లద్దాలకు ప్రత్యామ్నాయంగా కాంటాక్ట్ లెన్స్‌లను ఉపయోగించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. చూపును సరిచేయడంతో పాటు ముఖ సౌందర్యం కోసం కూడా కొందరు రంగుల లెన్స్‌లను ఉపయోగిస్తున్నారు. అయితే కాంటాక్ట్ లెన్స్‌లు కళ్లకు నేరుగా తగిలి ఉండే వైద్య పరికరాలు కావడంతో వాటి వినియోగం, పరిశుభ్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా కంటి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. సరైన పద్ధతిలో వాడితే లెన్స్‌లు ఉపయోగకరంగా ఉంటాయి. కానీ అజాగ్రత్తగా వాడితే కంటి ఇన్ఫెక్షన్లు, కంటి ఉపరితలానికి గాయాలు, చూపు తగ్గడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.

### లెన్స్‌ను తాకే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి....

కాంటాక్ట్ లెన్స్‌లను కళ్లలో పెట్టే ముందు, తొలగించే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కొని పూర్తిగా ఆరబెట్టుకోవాలి. చేతులపై ఉండే ధూళి, క్రిములు లెన్స్‌కు అంటుకుని కంటిలోకి చేరకుండా జాగ్రత్త పడాలి. లెన్స్‌లను శుభ్రపరిచేందుకు, నిల్వ చేసేందుకు కంటి వైద్య నిపుణుడు సూచించిన ద్రావణాన్ని మాత్రమే ఉపయోగించాలి. నీరు, లాలాజలం వంటి వాటితో లెన్స్‌ను శుభ్రపరచడం లేదా తడపడం చేయకూడదు.లెన్స్‌ను శుభ్రపరిచేటప్పుడు కొత్తగా తీసిన ద్రావణాన్ని ఉపయోగించాలి. ఇప్పటికే ఉపయోగించిన ద్రావణంలో కొత్త ద్రావణాన్ని కలిపి మళ్లీ ఉపయోగించకూడదు. లెన్స్‌లను సూచించిన విధానంలోనే శుభ్రపరచి, క్రిమిరహితం చేసి భద్రపరచాలి.

### లెన్స్‌తో నిద్రించడం ప్రమాదకరం...

వైద్యుడు ప్రత్యేకంగా సూచించని సందర్భాల్లో కాంటాక్ట్ లెన్స్‌లతో నిద్రపోకూడదు. రాత్రి నిద్రించే ముందు లెన్స్‌లను తప్పనిసరిగా తొలగించాలి. లెన్స్‌తో నిద్రించడం వల్ల కంటి ఇన్ఫెక్షన్, కంటి మంట, అసౌకర్యం వంటి సమస్యల ప్రమాదం పెరుగుతుంది. పగటి సమయంలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకునేటప్పుడు కూడా లెన్స్‌లను తొలగించడం సురక్షితమైన అలవాటు.

### నీటికి లెన్స్‌లను దూరంగా ఉంచాలి...

స్నానం చేసేటప్పుడు, ఈత కొట్టేటప్పుడు, కొలనుల్లో లేదా ఇతర నీటి ప్రదేశాల్లో కాంటాక్ట్ లెన్స్‌లు ధరించకూడదు. కుళాయి నీరు, సీసా నీరు, ఈత కొలను నీరు, సరస్సు లేదా సముద్రపు నీరు లెన్స్‌లకు తగలకుండా జాగ్రత్త పడాలి. నీటిలో ఉండే సూక్ష్మజీవులు లెన్స్ ద్వారా కంటిలోకి చేరి తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే అవకాశం ఉంది.

### లెన్స్‌లను ఇతరులతో పంచుకోవద్దు...

కాంటాక్ట్ లెన్స్‌లు వ్యక్తిగత వినియోగానికి మాత్రమే. ఒకరి లెన్స్‌ను మరొకరు ఉపయోగించడం వల్ల క్రిములు వ్యాప్తి చెందడంతో పాటు, కంటికి సరైన కొలత, ఆకారం సరిపోకపోవడం వల్ల కూడా సమస్యలు రావచ్చు. ముఖ్యంగా రంగుల లేదా అలంకార లెన్స్‌లను వైద్యుల సలహా లేకుండా కొనుగోలు చేసి ఉపయోగించడం సరికాదు. లెన్స్ ఎంపిక, కొలత, ధరించే సమయం విషయంలో కంటి వైద్య నిపుణుడి సూచనలు పాటించాలి.

### లెన్స్ పెట్టెను కూడా పరిశుభ్రంగా ఉంచాలి...

లెన్స్‌లను భద్రపరిచే పెట్టె కూడా క్రిములు పెరిగే ప్రదేశంగా మారే అవకాశం ఉంది. అందువల్ల ప్రతి ఉపయోగం తర్వాత సూచించిన విధంగా దానిని శుభ్రపరచి పూర్తిగా ఆరబెట్టాలి. పాత ద్రావణాన్ని అలాగే ఉంచి దానిలో కొత్త ద్రావణాన్ని పోయడం చేయకూడదు. లెన్స్ పెట్టెను కంటి వైద్య నిపుణుడు సూచించిన వ్యవధిలో మార్చాలి. సాధారణంగా కనీసం మూడు నెలలకు ఒకసారి కొత్త పెట్టె ఉపయోగించాలని ఆరోగ్య సంస్థలు సూచిస్తున్నాయి.

### లెన్స్ ధరించే సమయాన్ని పాటించాలి...

ప్రతి లెన్స్‌కు నిర్దిష్ట వినియోగ కాలం ఉంటుంది. ఒక రోజు ఉపయోగించే లెన్స్‌లను మరుసటి రోజు మళ్లీ ఉపయోగించకూడదు. ఎక్కువ కాలం ఉపయోగించేందుకు ఉద్దేశించిన లెన్స్‌లను కూడా వైద్యుడు సూచించిన వ్యవధిని మించి ధరించకూడదు. ఎక్కువసేపు లెన్స్ ధరించడం వల్ల కళ్లలో పొడిబారడం, అసౌకర్యం, ఎర్రదనం వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి లెన్స్ తయారీదారు సూచనలు, కంటి వైద్యుడి సలహాలను తప్పనిసరిగా పాటించాలి.

### కళ్లలో ఎర్రదనం, నొప్పి కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు...

కాంటాక్ట్ లెన్స్ ధరించిన తర్వాత కళ్లలో ఎర్రదనం, నొప్పి, మంట, దురద, అధికంగా నీరు కారడం, కంటి నుంచి స్రావం రావడం, వెలుతురు చూడటంలో ఇబ్బంది లేదా చూపు మసకబారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే లెన్స్‌ను తొలగించాలి. సమస్య కొనసాగితే ఆలస్యం చేయకుండా కంటి వైద్య నిపుణుడిని సంప్రదించాలి. ఇలాంటి లక్షణాలు కంటి ఇన్ఫెక్షన్‌కు సంకేతాలు కావచ్చు.

### కంటి వైద్యుడి సలహాతోనే లెన్స్ ఎంపిక....

కాంటాక్ట్ లెన్స్‌లు కొనుగోలు చేసే ముందు కంటి పరీక్ష చేయించుకోవడం చాలా ముఖ్యం. కంటి ఆకారం, చూపు అవసరాలు, లెన్స్ కొలతలకు అనుగుణంగా సరైన లెన్స్‌ను వైద్యుడు సూచిస్తారు. సరైన కొలతలు లేని లెన్స్‌ను ఉపయోగించడం వల్ల కంటికి అసౌకర్యం లేదా నష్టం కలిగే అవకాశం ఉంది. క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం కూడా అవసరం.

### అలంకార లెన్స్‌ల విషయంలోనూ అప్రమత్తత అవసరం...

చూపు సరిచేయడానికి కాకుండా కళ్ల రంగు మార్చేందుకు లేదా అందం కోసం ఉపయోగించే అలంకార లెన్స్‌లు కూడా కంటి వైద్య నిపుణుడి సలహాతోనే ఉపయోగించాలి. వైద్యుల సూచన లేకుండా కొనుగోలు చేసే లెన్స్‌లు సరైన కొలతలకు సరిపోకపోవచ్చు. ఫలితంగా కంటి ఉపరితలానికి గాయాలు, ఇన్ఫెక్షన్లు, చూపు తగ్గడం వంటి తీవ్రమైన సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది.

### లెన్స్ వాడేవారు తప్పక గుర్తుంచుకోవాల్సిన విషయాలు...

**- లెన్స్‌ను తాకే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.**
**- లెన్స్‌లను నీటితో లేదా లాలాజలంతో శుభ్రపరచకూడదు.**
**- కంటి వైద్యుడు సూచించిన ద్రావణాన్ని మాత్రమే ఉపయోగించాలి.**
**- పాత ద్రావణంలో కొత్త ద్రావణాన్ని కలిపి ఉపయోగించకూడదు.**
**- వైద్యుడి సూచన లేకుండా లెన్స్‌తో నిద్రపోకూడదు.**
**- స్నానం, ఈత సమయంలో లెన్స్‌లు ధరించకూడదు.**
**- లెన్స్‌లను ఇతరులతో పంచుకోకూడదు.**
**- నిర్ణీత వ్యవధి దాటిన లెన్స్‌లను ఉపయోగించకూడదు.**
**- లెన్స్ పెట్టెను పరిశుభ్రంగా ఉంచి, సూచించిన సమయంలో మార్చాలి.**
**- కళ్లలో ఎర్రదనం, నొప్పి లేదా చూపులో మార్పు కనిపిస్తే వెంటనే లెన్స్ తొలగించి వైద్యుడిని సంప్రదించాలి.**
**-అవసరమైనప్పుడు ఉపయోగించేందుకు ఒక జత కళ్లద్దాలను వెంట ఉంచుకోవడం మంచిది.**

### ప్రత్యేక సందేశం

"లెన్స్ చిన్నదే.. కానీ కంటి ఆరోగ్యంపై ప్రభావం పెద్దది. పరిశుభ్రత, సరైన వినియోగం, వైద్యుల సలహా పాటిస్తేనే కళ్లను సురక్షితంగా కాపాడుకోవచ్చు. జాగ్రత్తగా లెన్స్ వాడండి.. చూపును కాపాడుకోండి."



# పరిశోధనే ప్రాణరక్షణకు ఆశాకిరణం....

- ▶▶ రొమ్ము క్యాన్సర్‌పై పోరాటానికి కొత్త మార్గాలు
- ▶▶ ముందస్తు గుర్తింపు.. సకాలంలో చికిత్స..
- ▶▶ ఆధునిక పరిశోధనలతో రొమ్ము క్యాన్సర్ మరణాలను తగ్గించే అవకాశం
- ▶▶ ప్రపంచ రొమ్ము క్యాన్సర్ పరిశోధన దినోత్సవం



తెలంగాణ బ్యూరో, (ఆరోగ్యజ్యోతి): రొమ్ము క్యాన్సర్‌పై జరుగుతున్న పరిశోధనలకు ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రతి సంవత్సరం ఆగస్టు 18న ప్రపంచ రొమ్ము క్యాన్సర్ పరిశోధన దినోత్సవాన్ని పాటిస్తున్నారు. రొమ్ము క్యాన్సర్‌ను మరింత ముందుగానే గుర్తించడం, కచ్చితమైన నిర్ధారణ పద్ధతులను అభివృద్ధి చేయడం, మెరుగైన చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడం, క్యాన్సర్‌తో సంభవించే మరణాలను తగ్గించడం వంటి లక్ష్యాలకు ఈ రోజు ప్రాధాన్యత ఇస్తుంది. పరిశోధనలో సాధించే ప్రతి పురోగతి భవిష్యత్తులో మరింత మెరుగైన చికిత్సలకు, ఎక్కువ మంది ప్రాణాలను కాపాడటానికి దోహదపడుతుంది.

### ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ప్రభావం...

ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా గణాంకాల ప్రకారం 2024లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 24 లక్షల మంది మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ కాగా, సుమారు 6.94 లక్షల మంది ఈ వ్యాధితో మరణించారు. అదే ఏడాది 186 దేశాల్లో 164 దేశాల్లో మహిళల్లో అత్యంత సాధారణంగా నిర్ధారణ అయ్యే క్యాన్సర్‌గా రొమ్ము క్యాన్సర్ నమోదైంది.రొమ్ము క్యాన్సర్ మహిళల్లోనే కాకుండా పురుషుల్లో కూడా అరుదుగా సంభవిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం మొత్తం రొమ్ము క్యాన్సర్ కేసుల్లో సుమారు అర శాతం నుంచి ఒక శాతం వరకు పురుషుల్లో కనిపిస్తాయి.

### పరిశోధన ఎందుకు కీలకం?...

రొమ్ము క్యాన్సర్ ఒకే రకమైన వ్యాధి కాదు. క్యాన్సర్ కణాల లక్షణాలు, అవి పెరిగే విధానం, ఇతర అవయవాలకు వ్యాపించే తీరు ఒక్కొక్కరిలో ఒక్కో విధంగా ఉండవచ్చు. అందువల్ల వ్యాధి స్వభావాన్ని మరింత లోతుగా అర్థం చేసుకోవడం కోసం శాస్త్రవేత్తలు నిరంతరం పరిశోధనలు చేస్తున్నారు.కొత్త ఔషధాల అభివృద్ధి, లక్ష్యిత చికిత్సలు, క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించే విధానాలు, కణితి లక్షణాలను మరింత కచ్చితంగా గుర్తించే పరీక్షలు, వ్యక్తి పరిస్థితికి అనుగుణంగా చికిత్స ఎంపిక వంటి అనేక అంశాలపై పరిశోధనలు కొనసాగుతున్నాయి.చికిత్స సమయంలో ఎదురయ్యే దుష్ప్రభావాలను తగ్గించడం, చికిత్స అనంతరం జీవన నాణ్యతను మెరుగుపరచడం, క్యాన్సర్ తిరిగి వచ్చే అవకాశాలను తగ్గించడం వంటి అంశాలు కూడా పరిశోధనలో ముఖ్యమైన భాగాలుగా ఉన్నాయి.

### ముందస్తు గుర్తింపే కీలకం...

రొమ్ము క్యాన్సర్ విషయంలో ముందస్తు గుర్తింపు అత్యంత ముఖ్యమైన అంశాల్లో ఒకటి. క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించి, అవసరమైన పరీక్షలు పూర్తి చేసి, సకాలంలో సరైన చికిత్స అందించడం ద్వారా చికిత్స ఫలితాలు మెరుగుపడే అవకాశం ఉంటుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ముందస్తు గుర్తింపు, సకాలంలో నిర్ధారణ, సమగ్ర చికిత్సకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.

రొమ్ములో కొత్తగా గడ్డ ఏర్పడటం లేదా మందమైన భాగం కనిపించడం, రొమ్ము పరిమాణం లేదా ఆకారంలో మార్పు రావడం, చర్మంలో అసాధారణ మార్పులు కనిపించడం, చనుమొనలో మార్పులు రావడం, అసాధారణ స్రావం రావడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు.అయితే రొమ్ములో కనిపించే ప్రతి గడ్డ క్యాన్సర్ అని భావించాల్సిన అవసరం లేదు. గడ్డకు లేదా ఇతర మార్పులకు కారణం ఏమిటో వైద్య పరీక్షల ద్వారానే నిర్ధారించాలి.

### నొప్పి లేకపోయినా నిర్లక్ష్యం చేయొద్దు...

రొమ్ములో ఏర్పడిన గడ్డ నొప్పిగా లేదని అది ప్రమాదకరం కాదని భావించడం సరికాదు. రొమ్ము క్యాన్సర్‌లో గడ్డ చాలాసార్లు నొప్పి లేకుండానే ఉండవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంటోంది. అందువల్ల కొత్తగా ఏర్పడిన లేదా అసాధారణంగా అనిపించే మార్పు కనిపిస్తే భయపడకుండా వైద్య నిపుణుడిని సంప్రదించడం అవసరం.

### ప్రతి ఒక్కరికీ ఒకే పరీక్ష అవసరం లేదు...

రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించేందుకు వయస్సు, వ్యక్తిగత ప్రమాద స్థాయి, కుటుంబ చరిత్ర వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని వైద్య నిపుణులు తగిన పరీక్షలను సూచిస్తారు. కొన్ని వయస్సు, ప్రమాదస్థాయికి చెందిన మహిళలకు రొమ్ము చిత్రీకరణ పరీక్షలు ఉపయోగపడవచ్చు.ఎప్పుడు పరీక్ష చేయించుకోవాలి, ఎంత తరచుగా చేయించుకోవాలి అనే విషయాన్ని వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితిని బట్టి వైద్య నిపుణుడితో నిర్ణయించుకోవాలి. అందరికీ ఒకే రకమైన పరీక్షా విధానం, ఒకే సమయపట్టిక వర్తిస్తుందని భావించకూడదు.

### కుటుంబ చరిత్ర లేకపోయినా అప్రమత్తత అవసరం...

కుటుంబంలో ఎవరికైనా రొమ్ము క్యాన్సర్ ఉంటేనే ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుందని అనుకోవడం అపోహ. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం సుమారు 80 శాతం రొమ్ము క్యాన్సర్ కేసులు వయస్సు, లింగం తప్ప ప్రత్యేకంగా గుర్తించగల ప్రమాద కారకాలు లేకుండానే సంభవిస్తాయి.అందువల్ల కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర లేదనే కారణంతో రొమ్ము ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకూడదు. శరీరంలో కనిపించే అసాధారణ మార్పులను గమనించడం, అవసరమైనప్పుడు వైద్య సలహా తీసుకోవడం ముఖ్యం.

### రొమ్ము క్యాన్సర్‌పై శాస్త్రీయ పరిశోధనలు అనేక దిశల్లో కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ...



**- క్యాన్సర్‌ను మరింత ముందుగానే గుర్తించే విధానాలు**
**- క్యాన్సర్ కణాలను కచ్చితంగా గుర్తించే పరీక్షలు**
**- క్యాన్సర్ రకాన్ని బట్టి సరైన చికిత్స ఎంపిక**
**- కొత్త ఔషధాల అభివృద్ధి**
**- లక్ష్యిత చికిత్సల అభివృద్ధి**
**- చికిత్స దుష్ప్రభావాలను తగ్గించే మార్గాలు**
**- క్యాన్సర్ తిరిగి వచ్చే ప్రమాదాన్ని తగ్గించే పద్ధతులు**
**- చికిత్స అనంతరం రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచడం**
**- పునరావాస సేవలను మరింత మెరుగుపరచడం**
**- వంటి అంశాలపై పరిశోధనలు జరుగుతున్నాయి.**

### 2040 నాటికి లక్షలాది ప్రాణాలను కాపాడే లక్ష్యం..

ప్రపంచ ఆరోగ్య సంస్థ 2021లో ప్రపంచ రొమ్ము క్యాన్సర్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా రొమ్ము క్యాన్సర్ మరణాలను ప్రతి సంవత్సరం 2.5 శాతం చొప్పున తగ్గించడం, 2040 నాటికి సుమారు 25 లక్షల మరణాలను నివారించడం దీని ప్రధాన లక్ష్యం.ముందస్తు గుర్తింపు కోసం ఆరోగ్య అవగాహన పెంచడం, సకాలంలో వ్యాధి నిర్ధారణ చేయడం, సమగ్ర చికిత్స అందించడం అనే మూడు ప్రధాన అంశాలపై ఈ కార్యక్రమం దృష్టి సారిస్తోంది.

### పరిశోధనతో పాటు అవగాహన కూడా అవసరం..

క్యాన్సర్ పరిశోధనలో శాస్త్రవేత్తలు సాధిస్తున్న పురోగతితో పాటు ప్రజల్లో అవగాహన పెరగడం కూడా అత్యంత అవసరం. వ్యాధి లక్షణాలపై అవగాహన లేకపోవడం, వైద్య పరీక్షలను ఆలస్యం చేయడం, చికిత్సకు ఆలస్యంగా రావడం వంటి కారణాలు ఫలితాలను ప్రభావితం చేయవచ్చు.అందువల్ల మహిళలు తమ రొమ్ము ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి. సాధారణంగా తమ శరీరంలో కనిపించే మార్పులను గమనిస్తూ ఉండాలి. కొత్తగా లేదా అసాధారణంగా కనిపించే మార్పు ఉంటే స్వయంగా నిర్ధారణ చేసుకోకుండా వైద్య నిపుణుడిని సంప్రదించాలి.

### సమాజం మొత్తం పరిశోధనకు అండగా నిలవాలి...

రొమ్ము క్యాన్సర్‌పై పరిశోధనలు మరింత విస్తృతంగా కొనసాగాలంటే శాస్త్రవేత్తలు, వైద్యులు, ఆసుపత్రులు, ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు, ప్రజలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది.

పరిశోధనలకు మద్దతు ఇవ్వడం అంటే కేవలం కొత్త మందులను కనుగొనడం మాత్రమే కాదు. ప్రజల్లో అవగాహన పెంచడం, ముందస్తు గుర్తింపును ప్రోత్సహించడం, సకాలంలో వైద్య సేవలు అందించడం, అవసరమైన చికిత్సకు ప్రాప్యత కల్పించడం, చికిత్స అనంతరం రోగులకు సహాయం అందించడం కూడా క్యాన్సర్ నియంత్రణలో కీలకమైన అంశాలే.

అసాధారణ మార్పు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్య నిపుణుడిని సంప్రదించండి. ముందస్తు గుర్తింపు, సకాలంలో చికిత్స, ఆధునిక పరిశోధనలు కలిసి రొమ్ము క్యాన్సర్‌పై పోరాటంలో ప్రాణరక్షణకు కొత్త ఆశలను అందించగలవు.

గమనిక: ఈ కథనం ప్రజల్లో ఆరోగ్య అవగాహన కోసం మాత్రమే. రొమ్ములో గడ్డ లేదా ఇతర అసాధారణ మార్పు కనిపిస్తే వైద్య పరీక్ష చేయించుకోవాలి. స్వయంగా చేసుకునే పరిశీలన వైద్య నిర్ధారణకు ప్రత్యామ్నాయం కాదు.

నిజాన్ని నిర్భయంగా... ప్రజల ఆరోగ్యమే మా ధ్యేయం

# ఆరోగ్య జ్యోతి

AAROGYA JYOTHI
Health is Wealth

వైద్యం - ఆరోగ్య | విజ్ఞానం - తెలుగు దినపత్రిక

యు ట్యూబ్ లో | ఈ పేపర్ లో | వెబ్‌సైట్ లో

www.arogyajyothi.com

# విలేకరులు కావలెను

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఆరోగ్య & వైద్య & సామాజిక రంగాలకు చెందిన ఖచ్చితమైన, నిజమైన వార్తల సేకరణ, నివేదికలు పత్రిక మండల, నియోజకవర్గ స్థాయిలో విలేకరులు కావలెను.

## పని చేసే విధానాలు

1. ఆరోగ్య జ్యోతి PDF ఎడిషన్
2. ఆరోగ్య జ్యోతి ఈ-పేపర్
3. ఆరోగ్య జ్యోతి వెబ్‌సైట్
4. ఆరోగ్య జ్యోతి యూట్యూబ్ చానల్

## అర్హతలు

- వైద్య, ఆరోగ్య, సామాజిక రంగాలపై ఆసక్తి కలిగి ఉండాలి.
- స్థానిక విషయాలు, ఆరోగ్య సమాచారం సేకరించే సామర్థ్యం.
- స్మార్ట్‌ఫోన్ / కెమెరా ఉపయోగించి వార్తలు తీయగలగాలి.
- తెలుగు భాషలో చదవడం, రాయడం, మాట్లాడడం రావాలి.
- నిబద్ధత, బాధ్యతగలవారు అయి ఉండాలి.




జిల్లా బ్యూరోలు | స్టాఫ్ రిపోర్టర్లు | నియోజకవర్గ రిపోర్టర్లు | మండల రిపోర్టర్లు

ఆసక్తి ఉన్నవారు తమ పూర్తి వివరాలను వాట్సాప్ ద్వారా పంపించండి.

### బ్యూరో ఇంచార్జ్

జిల్లాలో ఆరోగ్య & వైద్య రంగానికి సంబంధించిన అన్ని విషయాలు, సమాచారం సమీకరించి, నెట్‌వర్క్ ద్వారా పంపించాలి.

### జిల్లా స్టాఫ్ రిపోర్టర్

ఆరోగ్య రంగంలో తాజా వార్తలు, ఆసుపత్రులు, ఆరోగ్య శిబిరాలు, వైద్యుల సూచనలు, ప్రజల సమస్యలు, సేకరించి పంపాలి.

### నియోజకవర్గ రిపోర్టర్

తమ నియోజకవర్గంలో ఆరోగ్య సమాచారం, శిబిరాలు, కార్యక్రమాలు, సేకరించి నిరంతర అప్‌డేట్స్ ఇవ్వాలి.

### ముఖ్య గమనిక

న్యూస్ పేపర్ లో రిపోర్టర్ గా జాయిన్ అయ్యే వారికి నిబంధనలు వర్తిస్తాయి.

ఆరోగ్య జ్యోతి న్యూస్ పేపర్ తరపున ఎలాంటి అక్రిడేషన్ కార్డులు ఇవ్వబడవు.

### అవసరమైన డాక్యుమెంట్లు

ఫోటో | ఆధార్ కార్డు | పాన్ కార్డు | విద్యార్హత ధృవపత్రాలు | అర్హరాదు ఉంటే వివరాలు

ఈ నంబర్‌కు మీ వివరాలను WhatsApp పంపండి.

### వివరాలకు

9848025451
(Whatsapp Calls Only)

## తెలంగాణ జిల్లాలు & నియోజకవర్గాలు

**ఆదిలాబాద్**
1. ఆదిలాబాద్
2. బెల్లంపల్లి
3. ఆసిఫాబాద్
4. ఉట్నూర్
5. బోథ్

**కుమ్రంభీం ఆసిఫాబాద్**
1. కాగజ్‌నగర్
2. ఆసిఫాబాద్
3. చెన్నూర్
4. సిర్పూర్
5. కాగజ్‌పూర్

**నిర్మల్**
1. నిర్మల్
2. బాసర/భైంసా
3. ముధోల్
4. ఖానాపూర్

**మంచిర్యాల**
1. మంచిర్యాల
2. బెల్లంపల్లి
3. లక్సెట్టిపేట

**జగిత్యాల**
1. జగిత్యాల
2. ధర్మపురి
3. కోరుట్ల

**పెద్దపల్లి**
1. పెద్దపల్లి
2. మంథని
3. రామగుండం

**కరీంనగర్**
1. కరీంనగర్
2. చొప్పదండి
3. సదాశివనగర్
4. హుజురాబాద్

**రాజన్న సిరిసిల్ల**
1. సిరిసిల్ల
2. వేములవాడ

**నిజామాబాద్**
1. నిజామాబాద్ అర్బన్
2. నిజామాబాద్ రూరల్
3. ఆర్మూర్
4. బాన్సువాడ
5. బోధన్

**కామారెడ్డి**
1. కామారెడ్డి
2. ఎల్లారెడ్డి
3. నిజాంసాగర్

**మెదక్**
1. మెదక్
2. సిద్ధిపేట
3. సంగారెడ్డి
4. పటాన్ చెరు

**సంగారెడ్డి**
1. సంగారెడ్డి
2. జహీరాబాద్
3. పటాన్ చెరు
4. కోహీర్

**వికారాబాద్**
1. వికారాబాద్
2. తాండూర్
3. కొడంగల్
4. పరిగి
5. మర్పల్లి

**మహబూబ్ నగర్**
1. మహబూబ్ నగర్
2. గద్వాల
3. జడ్చర్ల
4. నాగర్‌కర్నూల్
5. కొల్లాపూర్

**నాగర్‌కర్నూల్**
1. నాగర్‌కర్నూల్
2. అచ్చంపేట
3. కొల్లాపూర్

**వనపర్తి**
1. వనపర్తి
2. మక్తల్
3. పెబ్బేర్
4. కొత్తకోట

**జోగులాంబ గద్వాల**
1. జోగులాంబ గద్వాల
2. అలంపూర్

**యాదాద్రి భువనగిరి**
1. భువనగిరి
2. ఆలేరు
3. యాదాద్రి

**సూర్యాపేట**
1. సూర్యాపేట
2. హుజూర్‌నగర్

**నల్లగొండ**
1. నల్లగొండ
2. దేవరకొండ
3. మిర్యాలగూడ
4. మిర్యాలగూడ
5. హాలియా

## ఆంధ్రప్రదేశ్ జిల్లాలు & నియోజకవర్గాలు

**శ్రీకాకుళం**
1. శ్రీకాకుళం
2. ఆమదాలవలస
3. ఇచ్ఛాపురం
4. టెక్కలి
5. పలాస

**విజయనగరం**
1. విజయనగరం
2. నెల్లిమర్ల
3. బొబ్బిలి
4. గజపతినగరం
5. చీపురుపల్లి

**విశాఖపట్నం**
1. విశాఖపట్నం ఈస్ట్
2. విశాఖపట్నం వెస్ట్
3. గాజువాక
4. భీమిలి
5. చోడవరం

**అనకాపల్లి**
1. అనకాపల్లి
2. నర్సీపట్నం
3. పాయకరావుపేట
4. రామచంద్రపురం
5. పెదబయలు

**కాకినాడ**
1. కాకినాడ రూరల్
2. కాకినాడ సిటీ
3. పిఠాపురం
4. మండపేట
5. తుని

**తూర్పు గోదావరి**
1. అమలాపురం
2. రాజమండ్రి సిటీ
3. రాజమండ్రి రూరల్
4. కొవ్వూరు
5. నిడదవోలు

**ఏలూరు**
1. ఏలూరు
2. తిరువూరు
3. కోవ్వూరు
4. జంగారెడ్డిగూడెం

**పశ్చిమ గోదావరి**
1. నరసాపురం
2. భీమవరం
3. ఉండి
4. పాలకొల్లు
5. తణుకు

**కృష్ణా**
1. మచిలీపట్నం
2. గుడివాడ
3. పెనమలూరు
4. విజయవాడ సిటీ
5. విజయవాడ వెస్ట్

**గుంటూరు**
1. గుంటూరు వెస్ట్
2. గుంటూరు ఈస్ట్
3. మంగళగిరి
4. తెనాలి
5. ప్రత్తిపాడు

**బాపట్ల**
1. బాపట్ల
2. చీరాల
3. వేమూరు/పొన్నూరు
4. అద్దంకి
5. సంతమాగులూరు

**ప్రకాశం**
1. ఒంగోలు
2. పొదిలి
3. కనిగిరి
4. దర్శి
5. చిలకలూరిపేట

**నెల్లూరు**
1. నెల్లూరు రూరల్
2. నెల్లూరు సిటీ
3. కావలి
4. ఉదయగిరి
5. వెంకటగిరి

**తిరుపతి**
1. తిరుపతి
2. శ్రీకాళహస్తి
3. పీలేరు
4. సూళ్లూరుపేట
5. పుంగనూరు

**చిత్తూరు**
1. చిత్తూరు
2. పలమనేరు
3. పూతలపట్టు
4. తిరుపతి
5. మదనపల్లి

**కడప**
1. ప్రొద్దుటూరు
2. కమలాపురం
3. రాజంపేట
4. మైదుకూరు
5. జమ్మలమడుగు

**అనంతపురం**
1. అనంతపురం అర్బన్
2. అనంతపురం రూరల్
3. హిందూపురం
4. రాయదుర్గం
5. గుంతకల్

**శ్రీ సత్యసాయి**
1. పుట్టపర్తి
2. ధర్మవరం
3. పెనుకొండ
4. మడకశిర
5. హిందూపురం

**అల్లూరి సీతారామరాజు**
1. అల్లూరి సీతారామరాజు
2. రంపచోడవరం

**వైఎస్సార్ కడప**
1. జమ్మలమడుగు
2. ప్రొద్దుటూరు

ప్రజల ఆరోగ్యం - మా లక్ష్యం | నిజమైన వార్త - మా ధర్మం | ఆరోగ్య జ్యోతి - ప్రజల పక్షపాతీ

Printed and Published by Kadam Naresh Kumar , Publications on of Sri Akshara Door No 4-104 Ramnagar Word No-11, Adilabad, Dist ADILABAD -504001 Telangana. Editor: by Kadam Naresh Kumar Door No 4-104 Ramnagar Word No-11, Adilabad, Dist ADILABAD -504001 Telangana.RNI No -